అధ్యాయము 6

# అపరాధ పరిహారార్థబలి (కొనసాగింపు) మరియు అర్పణలను గూర్చి అదనపు నిర్దేశములు

వివిధములైన అర్పణల నేపథ్యంలో యాజకుల యొక్క పాత్రను గూర్చిన చర్చను తరువాత భాగములో (దహన, నైవేద్య, పాప, అపరాధ మరియు సమాధాన బలులు) ప్రారంభించుటకు మునుపు, 5వ అధ్యాయములో ప్రారంభించబడిన అపరాధ పరిహారార్థబలిని గూర్చిన వివరణను దేవుడు పూర్తి చేసాడు.

### ఇతరుల వస్తువుల విషయములో పాపములకు అపరాధ పరిహారార్థ బలులు (6:1-7)

**1మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2ఒకడు యెహోవాకు
విరోధముగా ద్రోహముచేసి పాపియైనయెడల, అనగా తనకు అప్పగింపబడినదాని
గూర్చియేగాని తాకట్టు ఉంచినదాని గూర్చియేగాని, దోచుకొనినదాని గూర్చియేగాని, తన
పొరుగువానితో బొంకినయెడలనేమి, తన పొరుగువాని బలాత్కరించిన యెడలనేమి
3పోయినది తనకు దొరికినప్పుడు దానిగూర్చి బొంకినయెడల నేమి, మనుష్యులు వేటిని
చేసి పాపులగుదురో వాటన్నిటిలో దేనివిషయమైనను అబద్ధప్రమాణము చేసినయెడల
నేమి, 4అతడు పాపముచేసి అపరాధియగును గనుక అతడు తాను దోచుకొనిన
సొమ్మునుగూర్చి గాని బలాత్కారముచేతను అపహరించినదానిగూర్చిగాని తనకు
అప్పగింపబడినదానిగూర్చిగాని, పోయి తనకు దొరికినదానిగూర్చిగాని, దేనిగూర్చియైతే
తాను అబద్ధప్రమాణము చేసెనో దానినంతయు మరల ఇచ్చుకొనవలెను. 5ఆ మూల
ధనము నిచ్చుకొని, దానితో దానిలో అయిదవ వంతును తాను అపరాధ పరిహారార్థబలి
అర్పించు దినమున సొత్తుదారునికి ఇచ్చుకొనవలెను. 6అతడు యెహోవాకు తన**

**అపరాధ విషయములో నీవు ఏర్పరచు వెలకు మందలో నుండి నిర్దోషమైన పొట్టేలును యాజకునియొద్దకు తీసికొని రావలెను. [7]ఆ యాజకుడు యెహోవా సన్నిధిని అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతడు అపరాధియగునట్లు తాను చేసిన వాటన్నిటిలో ప్రతిదాని విషయమై అతనికి క్షమాపణ కలుగును.**

**వచనము 1.** 6వ అధ్యాయము అపరాధ పరిహారార్థబలిని గూర్చిన నిర్దేశములను కొనసాగించుచుండగా, ఇది ఒక క్రొత్త విషయమును కూడా పరిచయం చేస్తుంది, లేదా విషయములోని కొన్ని అంశములనైనా క్రొత్తగా తెలుపుతుంది, అది కూడా **మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను . . .** అనే మాటలతో మొదలుపెడుతుంది.[1] ఈ వచనములలో ప్రారంభించబడిన చర్చ దేవుని మునుపటి అధ్యాయమునకు కొంత పోలికను కలిగియుంది మరియు వ్యత్యాసముగానూ ఉంది.

ఈ వాక్యభాగము 5:15-19 వచనములతో ఎలా ఒకటిగా ఉన్నదంటే ఇది అపరాధ పరిహారార్థబలులకు చెందినదిగా ఉంది మరియు పరిహారము చెల్లించవలసిన పాపములను గూర్చి కూడా మాట్లాడుతుంది. ఏవిధముగా వ్యత్యాసమైనది అంటే వేరొకరి వస్తువులను బలాత్కారముతో తీసుకోవడం గూర్చి కూడా మాట్లాడుతుంది. ఇంకా, ఈ వాక్యభాగములో "తెలియకుండా" అనే పదము ప్రయోగించబడలేదు. 6:2-5లో చర్చించబడిన పాపములు - మోసపూరిత క్రియలు, అబద్ధములు, దొంగతనము, మరియు దోపిడీ వంటి పాపములను గూర్చి "తెలియకుండా" చేయబడినవిగా చెప్పడం ఎలా, ముఖ్యంగా ఈ "తెలియకుండా" అనే విశేషణమునకు "పాప పరిహారార్థబలి" మరియు "అపరాధ పరిహారార్థబలి" ప్రతిపాదించబడినది గదా? దీనికి జవాబు చెప్పాలంటే, అపరాధ పరిహారార్థబలులను ప్రతిపాదించిన ఆ వాక్యభాగము యొక్క పరిస్థితులను ఒకరు పరిగణనలోనికి తీసుకోవాలి.

**వచనములు 2-7.** ఈ పాపముల యొక్క సాధారణ లక్షణములు ఏవి? పొరుగువారికి విరోధముగా చేసే పాపములు యెహోవాకే విరోధముగా చేసిన పాపములుగా 2వ వచనము చెప్తుంది. ఒకరి పొరుగువానికి విరోధముగా చేసిన పాపములకు మరియు యెహోవా యొక్క "పరిశుద్ధమైన వాటి విషయము"లో చేసిన పాపములకు కూడా ఇదేవిధమైన పదజాలము ప్రయోగించబడింది. 5:15లో పదజాలము "ఒకడు యెహోవాకు పరిశుద్ధమైన వాటి విషయములో పొరబాటున పాపముచేసినయెడల . . . ," అని ఉండగా, 6:2లో మాత్రము **ఒకడు యెహోవాకు విరోధముగా ద్రోహముచేసి పాపియైనయెడల . . .** అని చెప్తుంది. ఇంకా, దొంగిలింపబడిన వ్యక్తితో దొంగిలినవానికున్న సంబంధమును దేవుని యొక్క నిర్దేశములు ఉద్ఘాటిస్తున్నాయి. బాధితుడు ఇక్కడ దొంగ యొక్క పొరుగువాడుగా (NASB), తన "పొరుగువాడు" (NRSV), లేదా తన "సొంత-జనమువాడు" (REB)గా చెప్పబడ్డాడు, అంటే వాడు దొంగకు బాగా దగ్గరగా ఉండేవాడు అని సూచిస్తుంది. నిజానికి, ఇశ్రాయేలీయులందరూ కూడా ఒకరితోనొకరు సన్నిహిత సంబంధమును కలిగియున్న వారే. ఒకే కుటుంబమునకు చెందిన సహోదరులుగా వారు ఉన్నారు; తన సొంత కుటుంబమునకు చెందిన తన సొంతవాని నుండి ఒకడు దొంగిలడం అనేది ప్రత్యేకముగా తగినదికాదు (అలాగే తప్పు కూడా!).

*ఎటువంటి విధమైన పాపములు క్షమింపబడాలి?* వచనములు 2 నుండి 5లో వేరొకరి వస్తువులను ఒకరు చట్టవ్యతిరేకముగా మరియు బలాత్కారముగా ఎలా తీసుకోగలడో అనేక విధములను గూర్చి చెప్పబడింది. (1) వేరొకనికి సంబంధించినది **అప్పగింపబడిన లేదా తాకట్టు ఉంచబడిన** మరొక వ్యక్తి దానిని తనకు అప్పగించబడినదానిని అప్పగించినవానికి తిరిగి ఇవ్వడంలో విఫలమవ్వడం. (2) లేదా **దొంగతనము** ద్వారా దొంగిలించినది కావచ్చు. (3) **బలాత్కారముతో** చట్టవిరుధముగా తీసుకొని ఉండవచ్చు. (4) వేరొకరు పోగొట్టుకొనినదానిని కనుగొనిన ఒకరు[2] దానిని ఉంచేసుకోవడం. దానిని గూర్చి అతడు అడగబడినప్పుడు, వాడు అబద్ధము చెప్పి ఆ వస్తువును గూర్చి తనకేమీ తెలియదని చెప్పి, చివరకు తనవద్ద ఆ వస్తువు లేదని ఒట్టు కూడా పెట్టుకొనుటకు సిద్ధపడేవారు. ఈ విధముగా, వాడు **బొంకినవాడు** కావచ్చు.

సుసాధ్యముగా, పైన తెలుపబడిన నాలుగు అపరాధములలో ప్రతి ఒక్కటి కూడా ఒక ప్రత్యేకమైన పాపమును ఉద్ఘాటిస్తున్నాయి: మోసగించడం, అబద్ధమాడడం, దొంగిలీయడం మరియు బొంకడం. "ఒకడు యెహోవాకు విరోధముగా ద్రోహముచేసి పాపియైనయెడల . . . బలాత్కరించిన యెడల" అనే మాటలతో జాబితా మొదలౌతుంది (6:2). **లేదా పోయినది తనకు దొరికినప్పుడు దానిగూర్చి బొంకినయెడల నేమి** (6:3) అనే మాటలతో కొనసాగుతూ, దేనిగూర్చియైతే **తాను అబద్ధప్రమాణము చేసెనో** అనే మాటలతో ముగుస్తుంది (6:4). కాబట్టి యెహోవా పేరిట ప్రమాణములు చేయబడినవి గనుక, ఈ క్రియలన్నియు కూడా యెహోవాకు "పరిశుద్ధమైన వాటి విషయములో" చేసిన పాపములుగానే పరిగణించవచ్చు అని మనము చెప్పుట సాధ్యము. ప్రత్యేకముగా, "వ్యర్థముగా ఉచ్చరించకూడదు" (నిర్గమ. 20:7) అని తన నామమును గూర్చి చేయబడిన ఆజ్ఞ అమలులో ఉండగా, ఈ అపరాధము దేవుని పరిశుద్ధ నామమునకు వ్యతిరేకముగా చేయబడినదే అవుతుంది. ఉదాహరణకు, "6:1-7లోని సందర్భములన్నిటిలో మోసముతో సమకూర్చుకొని అమాయకత్వముగా నటించి యెహోవా పేరిట ప్రమాణము చేయడములోనే ఉన్నాయి"[3] అని John H. Hayes వాదించాడు. అయినప్పటికీ, ఈ సందర్భములన్నిటిలో ఆఖరు పర్యావసానమైన పాపములు దేవునికి విరోధముగా చేసినవైనప్పటికీ, ముందు మానవునికి విరోధముగా చేయబడినవే అనే విషయాన్ని తక్కువ చేయకూడదు.[4]

ఇతరులకు చెందిన వస్తువులను గూర్చి ఇక్కడ ఇవ్వబడిన పాపముల వివరణకు వెనుక తన ప్రజల నుండి దేవుడు సమూలమైన యథార్థతను కోరుతున్నాడు అనే ఆకర్షణీయమైన వాస్తవము ఒకటి ఉంది. "దొంగిలకూడదు" అనే ఆజ్ఞ (నిర్గమ. 20:15) దొంగతనమును నిషేధించడం మాత్రమే కాదు, *వేరొక* మార్గములో నైనా వేరొకరికి చెందిన వస్తువును ఒక ఇశ్రాయేలీయుడు తీసుకోవడం చట్టవిరుద్ధము చేస్తుంది. నిజముగా దేనినైనా దొంగిలడమైనా, ఇతరుల నుండి బలాత్కారముగా డబ్బు తీసుకోవడమైనా, ఇతరులచే తనకు అప్పగింపబడినదానిని తనకు సొంతదిగా తీసుకోవడమైనా, లేదా తనకు దొరికినదానిని తనవద్దనే ఉంచుకోవడమైనా, అనుమతి లేకుండా ఎవరైనా వేరొకరి వస్తువులను తీసుకొంటే అది పాపమే.

*అట్టి పాపములు ఎట్లు క్షమించబడతాయి?* వేరొకరి వస్తువులను చట్టవిరుద్ధముగా

ఒకరు తీసికొనినప్పుడు, మరియు దాని గూర్చి అబద్ధమాడినప్పుడు, క్షమింపబడుటకు వాడు ఏమి చేయాలి? రెండు కార్యములు అవసరము, 6:4-7 ప్రకారము. (1) వాడు చేసిన ఆ తప్పిదము విషయమై పరిహారము చెల్లించాలి. పరిహారములో తాను విరోధము చేసిన వ్యక్తికి అతని దగ్గర తీసికొనిన వస్తువు విలువను కట్టి, దానితో పాటు **అయిదవ వంతు** కూడా ఇవ్వాలి (6:4, 5). (2) **అపరాధ పరిహారార్థ బలిగా నిర్దోషమైన ఒక పొట్టేలును** అతడు తేవాలి (6:6).[5] **ఆ యాజకుడు యెహోవా సన్నిధిని అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము** చేయును, తద్వారా వాడికి **క్షమాపణ కలుగును** (6:7). ఇతరులకు చెందిన వస్తువును దొంగిలడం వంటి మొండియైన పాపములు కూడా ఒకరు అపరాధ పరిహారార్థబలిని గూర్చి దేవుడిచ్చిన ఆజ్ఞలను సరిగా నెరవేర్చితే అవి క్షమింపబడగలవు.

*అట్టి పాపములు నిజముగానే "తెలియక చేసినవా?"* ఇప్పుడు మిగిలియున్న ప్రశ్న ఇది: దొంగతనము, బలాత్కారము, మరియు ప్రమాణములో అబద్ధము చెప్పడం వంటి పాపములు "తెలియక చేసిన" పాపములుగా ఎట్లు చెప్పబడగలవు? ఈ ప్రశ్నకు సరియైన సమాధానము 4వ వచనమును వేరొక విధముగా చదవడం ద్వారా తెలుస్తుందేమో. NASB అనువాదములో, **అతడు పాపము చేసి అపరాధియగును గనుక . . .** NIV అనువాదములో అయితే, "ఈ విధమైన పాపములలో ఏ పాపమైనను చేసి తమ అపరాధమును గుర్తించినయెడల, వారు దొంగిలించినదానిని వారు తిరిగివ్వాలి . . ." (NRSV; REB; ESV; NJPSV చూడండి).[6]

ఒకవేళ ఈ NIV చేసిన అనువాదమే సరైనదైతే, ఆ పాపమును వ్యక్తి తెలిసే చేసినప్పటికీ, దానిని చేయుచున్నప్పుడు అది పాపముగా అతను పరిగణించి ఉండడు అని ఇది సూచిస్తుంది. శోధనకు లొంగిపోయి తనకు చెందని దానిని తీసికొని ఉంటాడు, అది కూడా తన క్రియల నైతిక పర్యవసానములను పట్టించుకోకుండా చేసి ఉంటాడు. తరువాత, తన మనసాక్షి తనను బాధించడం మొదలుపెట్టి ఉండవచ్చు, లేదా తన తప్పిదము యొక్క ప్రభావము స్పష్టమౌతుండవచ్చు. ఎలాగైనను, ఆ పాపమును చేసినప్పటి నుండే అతడు అపరాధియై యుండగా, తరువాత అతడు అపరాధిగా భావించాడు. ఆ సమయములో, క్షమింపబడాలంటే, అతడు యెహోవాకు ఒక అపరాధ పరిహారార్థబలిని అర్పించాలి.

అట్టి ఒక వివరణ ఈ వచనములలో చిత్రించబడిన పాపములను "అనుకోకుండా" లేదా "తెలియకుండా" చేసిన పాపముల జాబితాలోనికి చేర్చుతుంది. అవి అజ్ఞానము వలన కలిగిన లేదా బలహీనత వలన కలిగిన పాపములు గనుక సరైన ఆచారములను పాటించినయెడల క్షమింపబడగలవు.

ఈ పాపముల విషయములో కేవలము ఇరువది శాతము పరిహారము మాత్రమే ఎందు నిమిత్తము చెల్లించబడుతుంది అని ఈ వ్యాఖ్యానము మనకు వివరిస్తుంది. నిర్గమకాండము 22వ అధ్యాయములో వివరించబడిన ఇదేవిధమైన పాపముల విషయములోనైతే, బలాత్కారముతో వేరొకరికి చెందిన వస్తువును ఒకడు తీసుకొన్నప్పుడు ఆ నేరము చేయబడిన వారికి ఆ వస్తువు విలువలోని "రెండంతలు చెల్లించాలి" అని చెప్పబడింది (నిర్గమ. 22:4, 7, 9). ఈ విషయములో, న్యాయబద్ధమైన విచారణకు సమానమగు విచారణ ముగింపులో, నేరస్థులైన వారు ఎక్కువ మొత్తాన్ని

చెల్లించాలి. లేవీయకాండము 6:1-7లో వివరించబడిన నేపథ్యాలలో ప్రతిఒక్క దానిలో, పాపము చేసినవాడు మరియు తరువాత తన అపరాధమును "తెలుసుకొనినవాడు" (NIV) ఒకవేళ ఆ న్యాయవిచారణలో వాడు విధిగా చెప్పబడకపోయినప్పటికీ కూడా వాడు తీసుకొనినదానిని తిరిగి చెల్లించడం ద్వారా దానికి పరిహారము చెల్లించవచ్చు - దీనికి తోడు జరిమానా, మరియు అపరాధ పరిహారార్థబలిని అర్పించడము కూడా ఉంది. తన పొరుగువాని విషయములో మరొకడు చేసిన అపరాధమును సరిచేసుకోవడం ద్వారా మనుష్యుల ముందు తన అపరాధమును తొలగించుకోవడం మాత్రమే గాక, దేవునితో కూడా తన విషయాన్ని చక్కబెట్టుకొనుచున్నాడు. కాబట్టి, అతడు క్షమింపబడగలుగుతాడు. తన మారుమనస్సుతో కూడిన మనసు మరియు ఇతరులచే తన పాపములు గుర్తింపబడుటకు మునుపే (మరియు/లేదా న్యాయస్థానములో విచారణ చేయబడకమునుపు) తన పాపములను తాను గుర్తించాడు అనే సత్యము చాల తేడాను చూపుతుంది! "రెండంతల మూల్యాన్ని" చెల్లించడానికి అవసరత లేకుండా కేవలం ఇరువది శాతము మాత్రమే దొంగిలింపబడినవానికి చెల్లించునట్లుగా ప్రతిఫలము పొందుతాడు.

అపరాధ పరిహారార్థబలి అవసరమగు ఈ పాపముల మధ్యగల వ్యత్యాసము ఏమిటి? దేవుని "పరిశుద్ధమైన వాటి విషయములో" చేసిన పాపము అపరాధ పరిహారార్థబలిని కోరుతుందని 5వ అధ్యాయము చెప్తుండగా, మనుష్యులకు మరియు వారి వస్తువులకు విరోధముగా చేసిన పాపములకు కూడా అపరాధ పరిహారార్థబలి అవసరమైయున్నదని 6వ అధ్యాయము చెప్తుంది.

## దహన బలులు: యాజకుల బాధ్యత (6:8-13)

**[8]మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను [9]నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఇట్లనుము ఇది దహనబలినిగూర్చిన విధి. దహనబలిద్రవ్యము ఉదయమువరకు రాత్రి అంతయు బలిపీఠముమీద దహించు చుండును; బలిపీఠముమీది అగ్ని దానిని దహించు చుండును. [10]యాజకుడు తన సన్ననార నిలువుటంగీని తొడుగుకొని తన మానమునకు తన నారలాగును తొడుగు కొని బలిపీఠముమీద అగ్ని దహించు దహనబలిద్రవ్యపు బూడిదెను ఎత్తి బలిపీఠమునొద్ద దానిని పోసి [11]తన వస్త్రములను తీసి వేరు వస్త్రములను ధరించుకొని పాళెము వెలుపలనున్న పవిత్రస్థలమునకు ఆ బూడిదెను తీసికొనిపోవలెను. [12]బలిపీఠముమీద అగ్ని మండుచుండవలెను, అది ఆరిపోకూడదు. ప్రతి ఉదయమున యాజకుడు దాని మీద కట్టెలువేసి, దానిమీద దహనబలిద్రవ్యమును ఉంచి, సమాధానబలియగు పశువు క్రొవ్వును దహింపవలెను. [13]బలిపీఠముమీద అగ్ని నిత్యము మండుచుండవలెను, అది ఆరిపోకూడదు.**

అపరాధ పరిహారార్థబలిని గూర్చిన వివరణను ముగించిన తరువాత, అయిదు ప్రధాన విధములైన అర్పణల వివరణల మరొక పరంపరను లేవీయకాండము 6వ అధ్యాయము ప్రారంభిస్తున్నట్లుగా ఉంది. మొదటి అయిదు అధ్యాయములు (అంటే

6:1-7తో కూడా కలిపి) ఏ విధముగానైతే దహన బలులు, నైవేద్యములు, సమాధాన బలులు, పాప పరిహారార్థ బలులు, మరియు అపరాధ పరిహారార్థబలులను గూర్చి చర్చించినదో, (8వ వచనముతో ప్రారంభమై) 6వ అధ్యాయము మరియు 7వ అధ్యాయము దహన, నైవేద్య, పాప పరిహారార్థ, అపరాధ పరిహారార్థ మరియు సమాధాన బలులను గూర్చి మరింత ఎక్కువగా చెప్పుటకు ఉన్నాయి. ఈ రెండు భాగములకున్న వ్యత్యాసము ఏమంటే 1:1-6:7 అర్పణలను తెచ్చిన సగటు ఇశ్రాయేలీయునికి దేవుడు ఇచ్చిన నిర్దేశములు ఉండగా, కాగా 6:8-7:36లో మాత్రము యాజకుల యొక్క బాధ్యతలు మరియు ప్రత్యేక ఆధిక్యతలు గూర్చి ఉన్నాయి.

**వచనములు 8-11. మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను . . .** అనే సూత్రముతో ఈ వాక్యభాగము మొదలౌతుంది.[7] మనము చూచినట్లుగానే, ఈ సూత్రమును అనుసరించి పలుకబడిన మాటలు ఏదో క్రొత్త విషయాన్ని చెప్తున్నాయి అని అర్థము.[8] ఈ ప్రత్యక్షతను దేవుడు బయలుపరుస్తూ మోషేకు ఈ విధంగా చెప్పాడు, **నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఇట్లనుము . . .**" లేవీయకాండము 1:2లో దేవుడు మొట్టమొదటిసారి దహనబలులను గూర్చి మొదట మాట్లాడాడో, "నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము . . ." అనే మాటలతో మొదలుపెట్టాడు. కాబట్టి, ఈ వాక్యభాగమునకు మరియు మొదటి అధ్యాయమునకు గల వ్యత్యాసము ఏమంటే మునుపు ఇవ్వబడిన నిర్దేశములు ప్రధానంగా అర్పణలను తెచ్చిన వారికి ఇవ్వబడినవి, కాని ఇక్కడ అవి యాజకులకు ఇవ్వబడుతున్నాయి - బలిపీఠముపై వాస్తవముగా ఆ అర్పణలను అర్పించిన యాజకులకు ఇవ్వబడ్డాయి.

6:9-11లో యాజకులకు ఇవ్వబడిన నిర్దేశములు **బలిపీఠముపై** నుండి **దహనబలిని** తీసుకొనునప్పుడు పాటించవలసిన విధి. **రాత్రి అంతయు** ఆ దహనబలిద్రవ్యము బలిపీఠముపై ఉంచబడి, అది బూడిదగా మారునంత వరకు ఆగాలి (6:9). అప్పుడు ఒక ప్రత్యేకమైన **సన్నపునార నిలువుటంగీ** తీసికొని యాజకుడు ఆ బలిపీఠముపై నుండి ఆ **బూడిద**ను[9] తీసేయాలి. సుస్పష్టముగా, బలిపీఠముపైనున్న ఆ బూడిద సాధారణ వస్త్రధారణతో ఉన్న ఒక సామాన్యుడు తీసివేయలేనంత (6:10)గా పవిత్రముగా పరిగణించబడింది. ఈ బూడిద తొలగింపబడిన తరువాత, వాటిని **పాళెము వెలుపల** ఉన్న ఒక **పరిశుద్ధమైన స్థలములో**, అనగా అపరిశుద్ధమైనదిగా ఎంచబడిన ఏది కూడా అపవిత్రపరచలేనటువంటి ఒక స్థలములోనికి (అంటే మానవుని పార్థివదేహము లేదా జంతు కళేబరము; 6:11), దానిని తీసుకొనివెళ్ళుటకు యాజకుడు ఇతర దుస్తులు ధరించాలి.

**వచనములు 12, 13.** ఇంకా, **బలిపీఠముమీద అగ్ని** మాత్రము **ఆరిపోకూడదు** (6:9, 12, 13) అని దేవుడు ఉద్ఘాటించాడు. దానిని మండుతూనే ఉంచడానికి, ఆ బలిపీఠముపై యాజకులు **ప్రతి ఉదయమున కట్టెలు** వేయాలి (6:12). ఈ విధి దహనబలుల యొక్క ప్రధాన్యతను స్థాపించుటకు ఇవ్వబడినట్లుగా ఉన్నాయి. దహన బలి యొక్క అగ్ని మండుతూనే ఉంటే తప్ప, ఇతర బలులు (అలాగే దహనబలులు కూడా) అర్పించబడలేవు. మెట్టుకు, ఈ బలులలో అధిక శాతము బలిపీఠముపై కనీసము ఒక భాగమునైనా దహించే అర్పణలుగానే ఉన్నాయి. ఉదాహరణకు, **సమాధానబలి** అర్పించుటకు వీలుగా (6:12) అగ్ని మండుతూనే ఉండాలి అని వాక్యము

సూచిస్తుంది. ఈ అగ్ని మండుతూనే ఉండాలి అంటే "నిరంతర దహనబలి, లేక నిర్గమకాండము 29:38-42లో ఉన్న *tāmîḏ*, సమాజము మొత్తానికి ఉదయము మరియు సాయంత్రము అర్పించబడిన అర్పణగా ఉంది" అని R. K. Harrison చెప్పాడు.[10]

6:8-13లో దహనబలిని గూర్చి ఇవ్వబడిన న్యాయవిధిలో, దహన బలుల యొక్క బూడిదను ఏ విధంగా పారవేయాలో యాజకులకు చెప్పబడియుండవచ్చు ఉంటారు. అలా చేయడం అనేది వారి బాధ్యత మరియు దహనబలి పీఠముపై అగ్ని నిత్యము మండుచుండునట్లు చూచుకోవడం కూడా వారిపైనే ఉన్నదని వారు అర్థం చెసుకొనవలసినవారుగా ఉన్నారు.

## ధాన్య అర్పణలు: యాజకుల బాధ్యత (6:14-23)

### ధాన్య అర్పణలు: యాజకుల భాగము (6:14-18)

**14నైవేద్యమునుగూర్చిన విధి యేదనగా, అహరోను కుమారులు యెహోవా సన్నిధిని బలిపీఠము నెదుట దానిని నర్పించవలెను. 15అతడు నైవేద్యతైలమునుండియు దాని గోధుమపిండినుండియు చేరెడు పిండిని నూనెను, దాని సాంబ్రాణి యావత్తును దానిలోనుండి తీసి జ్ఞాపక సూచనగాను వాటిని బలిపీఠముమీద యెహోవాకు ఇంపైన సువాసనగాను దహింపవలెను. 16దానిలో మిగిలిన దానిని అహరోనును అతని సంతతివారును తినవలెను. అది పులియనిదిగా పరిశుద్ధస్థలములో తినవలెను. వారు ప్రత్యక్షపు గుడారముయొక్క ఆవరణములో దానిని తినవలెను; 17దాని పులియబెట్టి కాల్చవలదు; నా హోమ ద్రవ్యములలో వారికి పాలుగా దాని నిచ్చియున్నాను. పాపపరిహారార్థబలివలెను అపరాధపరిహారార్థబలివలెను అది అతిపరిశుద్ధము. 18అహరోను సంతతిలో ప్రతివాడును దానిని తినవలెను. ఇది యెహోవా హోమముల విషయములో మీ తరతరములకు నిత్యమైన కట్టడ. వాటికి తగిలిన ప్రతి వస్తువు పరిశుద్ధమగును.**

2వ అధ్యాయములో నైవేద్యర్పణను గూర్చి ఇవ్వబడిన నిర్దేశములనుండి దేవుడు ఇక్కడ మరింత విపులంగా మాట్లాడాడు.

**వచనము 14-16.** మరొకసారి, ఈ పేరా యొక్క మొదటి వాక్యము అంశాన్ని ప్రకటిస్తుంది - **నైవేద్యమునుగూర్చిన విధి యేదనగా** - మరియు తరువాత నిబంధనలలో ఎవరిని గూర్చి మాట్లాడబడిందో తెలుపుతుంది. ఈ సందేశము యాజకులైన **అహరోను కుమారుల**కు సంబంధించినది (6:14). 2వ అధ్యాయములో ఇవ్వబడిన సమాచారము నుండి సగటు ఇశ్రాయేలీయుడు ఏమి చేయాలో నేర్చుకున్నాడు. కాగా, మునుపు ఇవ్వబడిన ఆ నిర్దేశములకు ఈ నిర్దేశములు జతపరచబడినవి.

ఒకరు నైవేద్యమును అర్పించుటకు వచ్చినప్పుడు యాజకుని బాధ్యత ఏమిటి? (1) దహన బలియొక్క **బలిపీఠముమీద యెహోవాకు** అర్పించాలి, బహుశ కొంత ఆచారము ప్రకారముగా (6:14). (2) అతడు **చేరెడు పిండెను**, ఒలీవ **నూనెను** మరియు

**సాంబ్రాణి** మొత్తాన్ని బలిపీఠముపై ఉంచి, ఇతర దహనబలులతో అది కూడా కాల్చాలి. కాబట్టి, **యెహోవాకు జ్ఞాపక సూచనగా** మరియు **ఇంపైన సువాసనగా బలిపీఠముమీద పొగగా** అది ఎగయునట్లు దాహించాలి (6:15; 2:2 చూడండి). (3) నైవేద్యములో మిగిలిన భాగమును యాజకుడు[11] తినుటకు అనుమతించబడ్డాడు. **అది పులియనిదిగా పరిశుద్ధస్థలములో తినవలెను** - అంటే, ప్రత్యక్షగుడారము యొక్క ఆవరణములలో. యాజకులచే భుజించబడే రొట్టెలు "పులియనివి"గా ఉండాలని దేవుడు ఉద్ఘాటించాడు (6:16).

**వచనములు 17, 18.** ఆఖరుగా, నైవేద్యమును గూర్చి ఇవ్వబడిన న్యాయవిధి శాశ్వతకాలము వరకు ఉండునట్లుగా ఇక్కడ కట్టడ ఉద్ఘాటిస్తుంది. ఆ సమయము నుండే, తినుటకు యాజకులు ఆ నైవేద్యములోని అధిక భాగము ఇవ్వబడాలి. దేవునికి "అగ్నితో అర్పించబడే అర్పణల"లో అది వారి యొక్క భాగము.[12] నైవేద్యము అనేది **పరిశుద్ధమైనది** (6:17) అనే మాటతో వారికున్న ఆ భాగ్యము వక్కాణించబడింది మరియు దానిని ముట్టువారు పరిశుద్ధపరచబడాలి. **వాటికి తగిలిన ప్రతి వస్తువు పరిశుద్ధమగును** (6:18), లేదా "పరిశుద్ధపడును" (NRSV) యొక్క అనువాదము కొంత భ్రమపరచే విధంగా ఉంది. దీనికి బదులు, "వీటిని ముట్టు ప్రతివాడు పరిశుద్ధమైన స్థితిలో ఉండాలి" అనే అర్థము వచ్చునట్లుగా ఈ వాక్యభాగము భావించబడాలి (NKJV చూడండి). హగ్గయి 2:11-13 ప్రకారము, (అపవిత్రత వలె కాకుండా) పరిశుద్ధత అనేది అంటుగా వచ్చేది కాదు. వేరొక మాటలలో చెప్పాలంటే, ఈ పరిశుద్ధమైన అర్పణను కేవలము యాజకులు మాత్రమే ముట్టాలి.[13] లేవీయకాండము 6:27లో కనబడే ఇదేవిధమైన ఆదేశమునకు ఇదే నియమమును వర్తింపజేయవచ్చు.

## ధాన్య అర్పణలు: ప్రధాన యాజకునిచే అర్పించబడవలసినది (6:19-23)

**19మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 20అహరోనుకు అభిషేకముచేసిన దినమున, అతడును అతని సంతతివారును అర్పింపవలసిన అర్పణమేదనగా, ఉదయమున సగము సాయంకాలమున సగము నిత్యమైన నైవేద్యముగా తూమెడు గోధుమపిండిలో పదియవవంతు. 21పెనముమీద నూనెతో దానిని కాల్చవలెను; దానిని కాల్చినతరువాత దానిని తేవలెను. కాల్చిన నైవేద్యభాగములను యెహోవాకు ఇంపైన సువాసనగా అర్పింపవలెను. 22అతని సంతతివారిలో అతనికి మారుగా అభిషేకము పొందిన యాజకుడు ఆలాగుననే అర్పింపవలెను. అది యెహోవా నియమించిన నిత్యమైన కట్టడ, అదంతయు దహింపవలెను. 23యాజకుడు చేయు ప్రతి నైవేద్యము నిశ్శేషముగా ప్రేల్చబడవలెను; దాని తినవలదు.**

తరువాత పేరాలో వేరొక విధమైన నైవేద్యము పరిచయము చేయబడింది - ప్రధాన యాజకునిచే అర్పించబడవలసిన ఒక అర్పణ.

**వచనములు 19-23.** మరొకసారి, క్రొత్త విషయమును గూర్చిన చర్చ క్రింద పేర్కొనబడిన మాటలు **యెహోవా**చే **మోషే**కు ఇవ్వబడిన మాటలుగా చెప్పబడ్డాయి

(6:19). ఇక్కడ చర్చించబడిన అర్పణ ఒక విధమైన **నైవేద్యము**, కాని మునుపు చర్చించిన వాటితో పోల్చితే ఇది ప్రధాన యాజకుడైన **అహరోను** మరియు **అతని సంతతివారు** (6:20) అర్పించవలసిన అర్పణగా ఉన్న విషయములోనే వ్యత్యాసము ఉంది. సుస్పష్టంగా, కుమారులు అక్కడ ఉండి చూస్తూ ఉండి ఉంటారు; కానీ ఈ నైవేద్య అర్పణలో వారు పాలుపొందినట్లుగా వాక్యము చెప్పుటలేదు.

[ప్రధాన యాజకుడు] **అభిషేకము చేసిన దినమున** నైవేద్యము **యెహోవాకు అర్పించాలి**, లేదా ప్రధాన యాజకుడు ప్రతిష్ఠించబడిన దినమున చేసినట్లు అర్పించాలి. Clyde M. Woods మరియు Justin M. Rogers వ్రాస్తూ, "అహరోను యొక్క ప్రతిష్ఠ ఏడు దినములు జరిగినది గనుక (8:33), *దినమున* అనే భావము ఆదికాండము 2:4లో వలే అర్థము చేసికొనబడాలి, అక్కడ ఈ మాటకు [అర్థము] 'ఆ సమయములో'" అని అన్నారు.[14] C. F. Keil మరియు F. Delitzsch ప్రకారముగా, ప్రతిష్ఠ చేసే ఏడు దినములలో ఇది అర్పించబడలేదు, కాని ఎనిమిదవ దినమున ఆరంభములో ప్రతిదిన ఉదయపు అర్పణలతోబాటు (నిర్గమ. 29:38, 39) మరియు 9వ అధ్యాయములో చర్చించబడిన అర్పణను అర్పించుటకు మునుపు అర్పించబడేది. పురాతన మూల ప్రతుల ప్రకారముగా ప్రతి ఉదయము మరియు సాయంత్రము ఇది అర్పించాబడేది.[15]

**నిత్యమైన నైవేద్యముగా** (అక్షరాలా, "నిరంతర" నైవేద్యము) ప్రధాన యాజకుని ప్రతిష్ఠ తరువాత ప్రతిదినము కూడా ఇది అర్పించబడాలని దేవుడు నిశ్చయించాడు (6:20). ఈ అర్పణ యొక్క ఆరంభము యాజకుల యొక్క ప్రతిష్ఠకు ముడిపెట్టబడినదనే సత్యము 7వ అధ్యాయము చివరలో దీనిని "ప్రతిష్ఠ అర్పణ"గా పరిగణించునట్లు చేసింది.

కాబట్టి, ప్రతిదినము కూడా తనకొరకు (మరియు యాజకత్వము కొరకు) నైవేద్యమును గూర్చిన అర్పణను అర్పించే బాధ్యత ప్రధాన యాజకుని బాధ్యతలో ఒకటిగా అయింది. అర్పణలో **తూమెడు గోధుమపిండిలో పదియవవంతు** (అంటే సుమారు రెండు బుడ్లు), **నూనె**తో కలిపి **పెనము** మీద దానిని కాల్చాలి. దీని ఫలితము ఒకే రొట్టె భాగము; దానిలో సగభాగము **ఉదయమున** బలిపీఠముపై దహించబడాలి, మరియు రెండవ భాగము **సాయంకాలమున** దాహించాలి (6:20, 21). ఈ రొట్టె **అంతయు యెహోవాకు దహింపవలెను** (6:22). ఇతర నైవేద్యములవలె గాక, వాటిలో ఒకటి కూడా **యాజకుని**[ల]చే **తినబడ** కూడదు; తమకు బదులుగా అర్పించబడిన అర్పణలలోనిది తినడం కాని, లేదా ఇక భాగమును పొందడం గాని చేయకూడదు.

## పాపపరిహార్థ బలులు: యాజకుల బాధ్యత (6:24-30)

**24మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 25నీవు అహరోనుకును అతని సంతతివారికిని ఈలాగు ఆజ్ఞాపించుము పాపపరిహారార్థబలిని గూర్చిన విధి యేదనగా, నీవు దహనబలిరూపమైన పశువులను వధించు చోట పాపపరిహారార్థబలి పశువులను యెహోవా సన్నిధిని వధింపవలెను; అది అతి పరిశుద్ధము. 26పాపపరిహారార్థ బలిగా దాని నర్పించిన యాజకుడు దానిని తినవలెను; పరిశుద్ధస్థలమందు, అనగా ప్రత్యక్షపు గుడారముయొక్క ఆవరణములో దానిని తినవలెను. 27దాని మాంసమునకు తగులు**

**ప్రతి వస్తువు ప్రతిష్ఠితమగును. దాని రక్తములోనిది కొంచెమైనను వస్త్రముమీద ప్రోక్షించినయెడల అది దేనిమీద ప్రోక్షింపబడెనో దానిని పరిశుద్ధస్థలములో ఉదుకవలెను. [28]దాని వండిన మంటికుండను పగుల గొట్ట వలెను; దానిని ఇత్తడిపాత్రలో వండినయెడల దాని తోమి నీళ్లతో కడుగవలెను. [29]యాజకులలో ప్రతి మగవాడు దానిని తినవలెను; అది అతిపరిశుద్ధము. [30]మరియు పాప పరిహారార్థబలిగా తేబడిన యే పశువు రక్తములో కొంచెమైనను అతిపరిశుద్ధస్థలములో ప్రాయశ్చిత్తము చేయుటకై ప్రత్యక్షపు గుడారములోనికి తేబడునో ఆ బలిపశువును తినవలదు, దానిని అగ్నిలో కాల్చివేయవలెను.**

దేవుడు పాపపరిహారార్థబలులను గూర్చి మాట్లాడుచుండగా యాజకుల హక్కులు మరియు బాధ్యతలను గూర్చి మోషేకు నిర్దేశములను ఇస్తూ దేవుడు తన మాటలను కొనసాగించాడు.

**వచనములు 24-30. మరియు యెహోవా మోషేకు ఇలా సెలవిచ్చెను** అను సుపరిచితమైన సూత్రముతో ఈ విషయం పరిచయం చేయబడినది. మరియొకసారి, సందేశము ప్రత్యేకముగా యాజకులకని, **అహరోను** మరియు **తన కుమారుల** కొరకైనదని యెహోవా పేర్కొనెను.

దహనబలి అర్పించు బలిపీఠంపై అర్పిమ్పబడుతున్నవాటిలో ప్రధానంగా పాపపరిహారార్థబలిని గూర్చి దేవుని యొక్క మూల సూచనలు తెలుపబడుతున్నాయి (లేవీ. 4 చూడండి). ఈ అనుబంధ విభాగంలో, బలిపీఠంపై దహింపబడని పాప పరిహారార్థపు బలిలో భాగంగా ఏమి జరుగుతుందో అనుదానిని గూర్చి ఆయన నొక్కిచెప్పాడు.

ప్రాథమికంగా, బలిపీఠంపై అర్పింపబడని పాపపరిహారార్థబలి యొక్క మిగిలిన భాగమును తినవలసినదిగా యాజకులు అర్హతపొందియున్నారు. **పాపపరిహారార్థబలిని అర్పించిన యాజకులు** (6:26), మరియు యాజకుని కుటుంబములోని ప్రతీ పురుషుడు (6:29) **దానిని తినుటకు** అర్హత కలిగియున్నారు.

ఈ విషయములో రెండు సరిహద్దులు యాజకుని యొక్క అధికారాలను పరిమితం చేసాయి. (1) పాపపరిహారార్థములోని తన భాగమును అతడు గుడారము యొక్క **ఆవరణములోని, పరిశుద్ధ స్థలములో** తినవలెను (6:26). (2) పాప పరిహారార్థబలిగా తేబడిన యే పశువు రక్తములో కొంచె మైనను **అతిపరిశుద్ధస్థలములో ప్రాయశ్చిత్తము చేయుటకై** ప్రత్యక్షపు గుడారములోనికి తేబడునో ఆ బలిపశువును యొక్క మాంసమును అతడు తినకూడదు (6:30). లేవీయకాండములో ఇప్పటివరకు వివరించబడిన బలులలో, రెండు విధములైన పాపపరిహారార్థ బలులో బలి యొక్క రక్తాన్ని అడ్డ తెర ముందు ప్రోక్షింపులాగున యాజకుడు **ప్రత్యక్షపు గుడారములోనికి** దానిని తేవలెను: “అభిషక్తుడైన యాజకుడు” చేసిన చేసిన పాపమునకు బలి అర్పించుటలో, మరియు “సమాజమంతా” చేసిన పాపమునకు బలి అర్పించుటలో (4:1-21). ఆ సందర్భాలలో, బలిపీఠము మీద దహింపబడని పశువు యొక్క భాగములు యాజకులు తినుటకు బదులుగా, వాటిని పాళెము బయటకు తెచ్చి అక్కడ దహింపవలెను.

పాపపరిహారార్థబలి యొక్క పరిశుద్ధ విధిని గూర్చి కూడా ఈ వాక్యభాగము సమాచారమును ఇస్తుంది. పాపపరిహారార్థబలి **అతి పరిశుద్ధము** అని అది ధృవీకరిస్తుంది (6:25). స్పష్టంగా, ఒక పాపి యొక్క ప్రాయశ్చిత్తము కొరకు ఇది యెహోవాకు చేయబడునది కాబట్టి, ఇది యెహోవా యొక్క పరిశుద్ధ స్వభావమును సమానంగా తీసుకుంటుంది.

పాపపరిహారార్థబలి యొక్క మాంసము "అతి పరిశుద్ధము" గనుక, **దాని మాంసమునకు త**[గులు] ప్రతీ వస్తువు ప్రతిష్ఠితమగును అని NASB చెప్పుచున్నది (6:27). 18వ వచనంతో, ఈ వచనము యొక్క మరింత స్పష్టమైన అర్థము ఏమనగా "దాని మాంసాన్ని తాకిన వారెవరైనా పరిశుద్ధ స్థితిలో ఉండవలెను."[16] NKJVలో ఇయ్యబడిన ఈ అనువాదం ద్వారా ఈ అవగాహన మద్దతు ఇస్తుంది: "దాని మాంసాన్ని తాకిన ప్రతివారు పరిశుద్ధంగా ఉండవలెను."

అర్పణ పరిశుద్ధమైనది కాబట్టి, **దాని రక్తములోనిది కొంచెమైనను వస్త్రముమీద** ప్రోక్షించిన [యెడల], దానిని **పరిశుద్ధ స్థలములో** ఉదుకవలెను (6:27). ఒక పరిశుద్ధ బలి యొక్క రక్తము అయిన ఒక వస్త్రము సాధారణ, లేదా అపవిత్రమైన వస్తువులతో సంబంధములోకి వచ్చుట తప్పు అనునది దీని యొక్క ఆలోచన. అందువలన, వస్త్రం మళ్ళీ ధరించక ముందు, పరిశుద్ధ రక్తం దానినుండి తొలగించాలి.

అర్పణ యొక్క పరిశుద్ధత దానిని ఉడకబెట్టే పాత్రపై కూడా ప్రభావం చూపుతుంది ఎందుకనగా దానిని యాజకుడు తినవలెను. ఆ పాత్ర మట్టితో తయారుచేయబడినదైతే, ఆ మాంసమును ఉడకబెట్టి మరియు దహించిపేయబడిన తరువాత దానిని మరలా ఉపయోగించకుండులాగున దానిని పగులగొట్టవలెను. దానిలో ఉడకబెట్టిన మాంస పదార్థము యొక్క కొంతభాగమును ఆ మట్టి పీల్చుకుని యుండవచ్చు, అది మరలా ఉపగించబడితే ఆ మాంసము యొక్క పరిశుద్ధత సాధారణ మరియు అపరిశుభ్రమైన ఆహారముని పీల్చుకుంటుంది. దానిని వండిన పాత్ర ఇత్తడిదైతే, దానిని **తోమి నీళ్ళతో కడుగవలెను** (6:28). మరలా, ఈ సందర్భములో - పరిశుద్ధమైనది ఏదైనా - వధించబడిన పశువు యొక్క రక్తము మరియు మాంసము అనునవి సాధారణమైన (అపవిత్రమైన) లేదా అపరిశుభ్రమైన వాటితో పరోక్షముగానైనా కలువకూడదు. యాజకులు, పరిశుద్ధులైనందున, దేవునికి ప్రతిష్ఠితమైనందున, పరిశుద్ధ బలిని పరిశుద్ధ స్థలములో తినవలెను; కానీ పవిత్రమైన బలి అపవిత్రమైనదానితో (అనుకోకుండా కూడా) కలుసుకోకుండునట్లు తగిన జాగ్రత్తలను తీసికొనవలెను.

## అన్వయము

### యాజకులు, ప్రసంగీకులు, మరియు బలులు (అధ్యా. 6)

క్రొత్తనిబంధన యుగంలో ఉన్న ప్రసంగీకులు మోషే నియమము క్రింద ఉన్న యాజకులతో సమానులు కాదు. మోషే నియమం అమలులో ఉన్నప్పుడు ఉన్న యాజకులు ప్రత్యేకముగా దేవుడు మరియు మనుష్యుల మధ్య మధ్యవర్తులగా నియమింపబడ్డారు. ఈ యుగంలో, క్రీస్తే ప్రధాన యాజకుడు, మరియు మన కొరకు

విజ్ఞాపనములు చేయుటకు ఆయన పరలోకములో నివసిస్తున్నాడు (1 తిమోతి 2:5; హెబ్రీ. 7:25; 1 యోహాను 2:1).

బోధకులతో కూడిన ప్రత్యేకముగా నియమింపబడిన "యాజకత్వాన్ని" కలిగియుండుటకు బదులు, క్రొత్తనిబంధన యొక్క సంఘములో ప్రతీ క్రైస్తవుడు యాజకుడే (1 పేతురు 2:5, 9). నీవు క్రైస్తవుడవైతే, మీ కొరకు విజ్ఞాపనము చేయుటకు నీకు ఎవరో అవసరం లేదు; నీకు నీవే యాజకుడవు. క్రైస్తవులు సంస్కరణ యొక్క పునాది భావనలలో ఒకటిగా ఉన్న లేఖన సూత్రాన్ని జ్ఞాపకముంచుకోవాలి: సంఘము అనునది "విశ్వాసులందరి యొక్క యాజకత్వం."

యూదుల యాజకులను మరియు బహుశా అన్యమత యాజకులను సూచిస్తూ, పౌలు ప్రసంగీకులను యాజకులతో పోలుస్తూ ఇలా వ్రాసెను,

> ఆలయకృత్యములు జరిగించువారు ఆలయమువలన జీవనము చేయుచున్నారనియు, బలిపీఠమునొద్ద కనిపెట్టుకొని యుండువారు బలి పీఠముతో పాలివారై యున్నారనియు మీరెరుగరా? ఆలాగున సువార్త ప్రచురించువారు సువార్తవలన జీవింపవలెనని ప్రభువు నియమించియున్నాడు (1 కొరింథీ. 9:13, 14).

పౌలు ప్రకారం, దానిలో ప్రసంగీకుడు యాజకుని వలె ఉన్నాడు, బలిపీఠంపై బలిని అర్పించుటకు తేబడిన మాంసమును తినుటకు యాజకుడు అనుమతించబడినట్లే, తమ బోధనల నుండి ప్రయోజనము పొందినవారిచే బోధకులు మద్దతునియ్యబడాలి. వారు బోధించుచున్నవారికన్నా వారు "పవిత్ర యాజకులు" లేదా "మతాధికారులు"గా ఉన్నారని బోధకులను ప్రత్యేకంగా చూచుటను ఇది సమర్థించదు.

## పాపము యొక్క పరిణామాలు (అధ్యా. 6)

మారుమనస్సునకు నష్టపరిహారం అవసరమై ఉన్నది. కఠినమైన విమర్శ కలిగిన మాటలతో కూడిన సందర్భములో నష్టపరిహారం అసాధ్యమైతే ఏంటి? ఇది తెలుపలేనిది కాదు. ఇతరులను గాయపరచే అబద్ధము చెప్పిన మరియు ఏదైనా మాట్లాడినా, మనము క్షమాపణ అడగాలి; కానీ మన ద్వేషపూరితమైన పదాల యొక్క మచ్చలు అలా ఉండిపోతాయి. అటువంటి పాపమును మనము మారుమనస్సు పొందినప్పుడు మరియు ఒప్పుకున్నప్పుడు దేవుడు మనలను క్షమిస్తాడు; కానీ ఆ బాధాకరమైన పరిణామాలు అలా ఉండిపోతాయి.

ఈ పాపమును నివారించుటకు మనం ఏమి చేయాలి? జవాబు స్పష్టముగా ఉంది. మనము మాట్లాడే ముందు మనము ఆలోచించాలి; మన నాలుకలను మనము కాపాడుకోవాలి. యాకోబు 3:6-8 లొంగని నాలుక గురించి ఈ విధముగా వివరిస్తుంది "సర్వశరీరమునకు మాలిన్యము కలుగజేయు అగ్ని, అధర్మ ప్రపంచం . . ." మరియు "నరకముచేత చిచ్చుపెట్టును." అది "విరామము లేని దుష్టత్వము," "మరణకరమైన విషముతో నిండియున్నది" అని పిలవబడుతుంది. మనము యాకోబు ఇచ్చిన సలహా ప్రకారం చేయాలి: ". . . వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు

నిదానించువాడును, కోపించుటకు నిదా నించువాడునై యుండవలెను" (యాకోబు 1:19).

---

సూచనలు

[1]ఆంగ్ల బైబిలులో లేవీయకాండం 6:1లో ఉన్నది హెబ్రీ బైబిలులో 5:20లో ఉన్నది, the Masoretic Text (MT). [2]పాత నిబంధన ధర్మశాస్త్రం అనునది 'కనుగొనువారి భద్రత' కాదు గాని, అది కోల్పోయిన ఆస్తిని దాని యజమానునికి తిరిగి ఇవ్వాలి అని R. Laird Harris వ్యాఖ్యానించారు (నిర్గమ. 22:9; 23:4; ద్వితీ. 22:1-3). ఇక్కడ పేర్కొనబడిన పాపము అనునది రెండు విధములు: ఇది కోల్పోయిన విషయమును పునరుద్ధరించడంలోని వైఫల్యమును మరియు దానిని గూర్చిన అబద్ధమును కలిగియుంటుంది. (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990], 552.) [3]John H. Hayes, "Leviticus," in *Harper's Bible Commentary*, ed. James L. Mays (San Francisco: Harper & Row, 1988), 162. [4]"కొందరు పండితులు మరొక వ్యక్తి యొక్క ఆస్తి ఉల్లంఘున కేసుల్లో మాత్రమే అపరాధ బలిని తీసుకువచ్చేవారని కొందరు పండితులు వాదించారు ఎందుకనగా ఈ విషయం గురించి అసత్య ప్రమాణాన్ని ప్రమాణం చేస్తూ దేవుని పేరుకు సంబంధించిన ఉల్లంఘున జరిగినది," అని Richard E. Averbeck చెప్పారు. స్వయముగా Averbeck ఈ విషయాన్ని విభేదించాడు, దానిని 6:3లో ఇలా సూచించాడు: అపరాధి బలి ద్వారా తేటబడిన ప్రాయశ్చిత్తము మరియు క్షమాపణ అనునవి "అబద్ధప్రమాణము చెప్పుట ద్వారా చేసిన దేవుని నామము యొక్క ఉల్లంఘునలను మాత్రమే కాక తనను నేరస్తునిగా చేసిన ఏ విషయాల యొక్క ఉల్లంఘునసైనా సరిచేస్తుంది" (Richard E. Averbeck, "Sacrifices and Offerings," in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker [DownersGrove, Ill.: Inter-Varsity Press, 2003], 721). [5]ఒకని యొక్క అపరాధానికి జరిమానాగా ఒక గొర్రె పిల్లను ఉపయోగించుట అనునది తగినదే. "హెబ్రియులలో మాత్రమే కాదు అరేబియులలో, రోమన్లు, ఇతర ప్రాచీన ప్రజలు కూడా గొర్రెలను, ప్రత్యేకముగా గొర్రె పిల్లలను అప్పులను చెల్లించుటలో ముఖ్యంగా నివాళులు చెల్లించుటలో మాధ్యమంగా చాలా సాధారణంగా ఉపయోగించబడేవి," అని S. H. Kellogg పేర్కొన్నారు. ఆయన 2 రాజులు 3:4 మరియు యెషయా 16:1లను చూపాడు. (S. H. Kellogg, *The Book of Leviticus*, 3rd ed. [n.p.: A. C. Armstrong and Son, 1899; reprint, Minneapolis: Klock & Klock Christian Publishers, 1978], 161-62.) [6]వచనము యొక్క మొదటి భాగమును ఇతర అనువాదాలు వ్యత్యాసముగా అనువదించాయి: ". . . ఎందుకనగా అతడు పాపము చేసెను మరియు అపరాధి అయ్యెను (NKJV); ఒకడు పాపము చేసినప్పుడు మరియు అపరాధిగా మారును (RSV); "అతడు పాపము చేసినట్లైతే దానికి జవాబుదారుడు అగును" (NJB). [7]ఆంగ్ల బైబిలులోని లేవీయకాండము 6:8 హెబ్రీ బైబిలులో 6:1లో ఉన్నది. [8]6:8లోని సూత్రము మరలా 6:19లో కనుగొనబడినది, అది 6:8-18ని ఒక ప్రత్యేకమైన విషయమును గూర్చిన దేవుని యొక్క ప్రత్యక్షతగా పరిగణించబడాలని సూచిస్తుంది. [9]"బూడిద"కు (דֶּשֶׁן, *దేషణ్*) హెబ్రీ పదము యొక్క అక్షరాలా అర్థము "కొవ్వు బూడిద." [10]R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980), 74.

[11]"అహరోను కుమారులలోని ప్రతీ పురుషుడు" ధాన్య నైవేద్యము యొక్క మిగిలిన భాగం తినుటకు అర్హులు అని ధర్మశాస్త్రం నిర్దేశిస్తుంది (6:18). [12]"ధాన్య నైవేద్యము అనునది రక్తపు బలి కాదు కానీ ఇది రక్తపు బలులతో సన్నిహితంగా ఉన్నది. పశువు యొక్క మాంసము మరియు రక్తము దహించు దానిపైనే అది కూడా దహించబడును (అలాగే తరచుగా జంతు బలులతో కలిపి

ఉంటుంది)కాబట్టి, ఆ బలిపీఠంపై చేసిన జంతువుల అర్పణల నుండి ఇది స్పష్టంగా గుర్తించబడలేదు. [13]Baruch A. Levine, *Leviticus*, The JPS Torah Commentary (Philadelphia: Jewish Publication Society, 1989), 38. [14]Clyde M. Woods and Justin M. Rogers, *Leviticus-Numbers*, The College Press NIV Commentary (Joplin, Mo.: College Press Publishing Co., 2006), 66. [15]C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 320; see Sirach 45:14 (NAB); Josephus *Antiquities* 3.10.7. [16]Levine, 40.